సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 23 । జూన్ । 2024 । పేజీలు : 8

## ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయం

అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



5 లో



# అన్నదాతల్లో ఆనందం

రూ. 2లక్షల మాఫీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ఆగస్టు 15 వరకు మాఫీకి కసరత్తు

ప్రభుత్వం వద్ద ఇప్పటికే లబ్దిదారుల వివరాలు

మార్గ దర్శకాలు వస్తేనే మరింత స్పష్టత

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఎం చిత్ర పటానికి పాలాభిషేకాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 22, మేజర్ న్యూస్ : రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రుణ మాఫీపై ప్రభుత్వం కరుణించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సీఎం ప్రకటనతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అటు రైతులు ఇటు కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మిగతా 2లో..





## ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టిన బాధిత కుటుంబ సభ్యులు

బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తా

ఏటూరు నాగారం సిఐ

అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

2 లో

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

-గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

-ఎంపీ బలరాం నాయక్

-నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

-జాటోత్ రాంచంద్రు నాయక్

-ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనులను చేపట్టాలి

-భూక్య మురళి నాయక్

-వివిధ శాఖల అధికారులతో సమీక్షా

8 లో



# అన్నదాతల్లో ఆనందం

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ రూ. 2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కేబినేట్‌లో ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రుణ మాఫీ విషయంలో ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఒకసారి మార్గదర్శకాలు వస్తే రుణ మాఫీ చేసే విధానం పై అందరికి స్పష్టత వస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అనర్హులను ముందే గుర్తించడం ద్వారా వీలైనంత ఎక్కువ మంది పేద రైతులకు సాయం చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయంగా కనిపిస్తోంది. రైతు రుణ మాఫీ లబ్ధిదారుల గణాంకలపై సమీక్ష జరిపి త్వరలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో రుణ మాఫీకి కావాల్సిన నిధు లు కేటాయిస్తారని సమాచారం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షల మంది రైతులు ఉన్నారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఎంతో కొంత పంట రుణం తీసుకున్నారు. చాలా మంది అసలు కట్ట లేని పరిస్థితుల్లో ఏటా వడ్డీలు కట్టుకుంటూ రుణాన్ని రెన్యూవల్ చేయించుకుంటున్నారు. అలా తీసుకున్న రుణానికి వడ్డి కడుతున్న ఏడాదికేడాది అసలు మాత్రం పెరుగుతూ పోతుంది. లక్ష నంచి రెండు లక్షల వరకు చేరిన రైతుల కు ఇప్పుడు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇప్పుడు ప్ర భుత్వం ఒకే సారి రూ. 2 లక్షల రుణం మాఫీ చేస్తామనడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2లక్షల వరకు రైతు రుణాలను మాఫీకి రాష్ట్ర మంత్రి వర్గ కేబినేట్ ఆమోదం తెలుపడంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబం దించినన మార్గదర్శకాలు త్వరలోనే విడుదల కానున్నాయి.

కసరత్తు... 2023 డిసెంబర్ 9ని కటాఫ్ తేదీగా నిర్ణయించింది. ఆ తేది వరకు రూ. 2 లక్షల లోపు తీసుకున్న రుణాలకు మాత్రమే రుణ మాఫీ వర్తించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఎన్నికల్లో హామి ఇచ్చినట్లే ఆగస్టు 15 లోపు మాఫీ పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత సీజన్ నేపథ్యంలో రైతు సంక్షేమ చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినేట్ చర్చించింది. ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం చేసిన హామి మేరకు రైతు రుణ మాఫీపై కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు లబ్ది పొందనున్నారు.

### రుణ మాఫీ చేసే విధానంపై ...

రుణమాఫీ విషయంలో ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఒక సారి మార్గదర్శకాలు వస్తే రుణ మాఫీ చేసే విధానం పై అందరికి స్పష్టత వస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అనర్హుల ను ముందే గుర్తిండం ద్వారా వీలైనంత ఎక్కువ మంది పేద రైతులకు సాయం చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయంగా కనిపిస్తోంది. అయితే ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అన్న విషయంలో ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. రైతు రుణమాఫీ , లబ్ధిదారుల గణాంకాల పై సమీక్ష జరిపి త్వరలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో రుణమాఫీకి కావాల్సిన నిధులు కేటాయిస్తారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.




## ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి



ఏటూరు నాగారం. జూన్ 22.మేజర్ న్యూస్ సూర్య : ఇసుక లారీలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి శనివారం ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు జాతీయం రహదారిపై బైఠాయించి ఆందోళన చేపటిన బాధిత కుటుంబ సభ్యులు బోడ శ్రీను మృత్తిడి భార్య .మానసబందెల సాంబయ్య భార్య .అశ్విని.మరియు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. గత 4నెలల క్రితం జిడివాగు ప్రాంతాలో గుర్తు తెలియని ఇసుక లారీ ఢీకొంది దింతో ఇరువురు మృతి చెందారూ. నాటి నుండి నేటి వరకు ఇట్టి ఇసుక లారీలను గుర్తించలేదు. తమ కుటుంబానికి ఏలాంటి న్యాయం చేయలేదు అని వారు అవేదన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.ఏటుర్ నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్ లు బాధిత కుటుంబాలకు నచ్చజెపి. న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమిాపచేశారు.

## యుద్ధ ప్రాతిపాదికన ట్రాన్స్ఫర్ స్టేషన్‌ల పనులను పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**క్షేత్రస్థాయిలో ట్రాన్స్ఫర్ స్టేషన్ల పరిశీలన**

హనుమకొండ , జూన్ 22, మేజర్ న్యూస్: యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి పోతన నగర్ హన్మకొండ పరిధి లోని బాల సముద్రం లో బల్దియా నిర్మిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనుల పురోగతిని శనివారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సివిల్ పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకువచ్చే లా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ , ఈ ఈ లు రాజయ్య, సంజయ్ కుమార్, డిఈ రవికుమార్ , ఏఈ సంతోష్ , ఎస్ఐ శ్యామ్ రాజ్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల కోసం జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఎస్టీ కమిషన్

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, జూన్ 22, మేజర్ న్యూస్: దేశంలోని గిరిజనుల కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి లతో కలిసి వైద్య, ఆరోగ్య, గిరిజన హాస్టల్స్ తదితర అంశాలపై డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఇతర వైద్యాధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల జిల్లా అధికారులు, వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎంజీఎం ఆసుపత్రి లో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వైద్యం కోసం వచ్చే వారికి భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. గిరిజన హాస్టళ్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలన్నారు. విద్యార్థుల కోసం అవసరమైతే సీట్లు, రూమ్ ల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా గిరిజన బంజారా భవన్లో సౌకర్యాలను మెరుగు పరిచేవిధంగా ప్రణాళికను తయారు చేసి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో విద్య, వైద్య, గిరిజన హాస్టల్స్, ఆసుపత్రులు, తదితర అంశాల గురించి ఆయా అధికారులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి



ఇంచార్జి డాక్టర్ రవి, పరకాల ఆసుపత్రి డాక్టర్ గౌతమ్ చౌహన్, డీటీడీవో ప్రేమకళ, ఆర్సీవో డీఎస్ వెంకన్న, ఆర్ అండ్ బీ డీఈ రాజు, హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ భీముడు నాయక్



నెల్లికుదురు జూన్ 22 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోనినల్లగుట్ట తండాప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకుమాజీ సర్పంచ్ బానోతు భీముడు నాయక్ బ్యాగులుపంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బాలరాజు విద్యార్థులకు బూట్లు,పంచాయతీ కార్యదర్శిసునీత వాటర్ బాటిల్స్,హచ్య పెన్నులు,నోట్ బుక్కులుపంపిణీ చేశారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మూడు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని అన్నారు.

## స్పోర్ట్స్ స్కూలులో ప్రవేశానికై ఎంపిక పోటీలు

### ఎంఈఓ దబ్బగట్ల శ్రీదేవి

కేసముద్రం,జూన్ 22, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం హైదరా బాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్ యందు 2024 – 2025 సంవత్స రానికి గాను 01-09-2015 నుండి 31-08-2016 మధ్య జన్మించిన బాల, బాలికలకు 4వ,తరగతి యందు ప్రవేశం కొరకు కేసముద్రం,ఇనుగుర్తి మండలాల స్థాయిలో ఈ నెల 24వ, తేదీన ఎంపిక పోటీలు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించ బడతాయని మండల విద్యాశాఖాధికారి దబ్బగట్ల శ్రీదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలకు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29 నాడు మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబ డతాయని తెలిపారు.ఈ ఎంపికలలో పాల్గొనే బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీ. పరుగు,6గీఐ౼ మీ. షటిల్ రన్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,30 మీ.ఫ్లయింగ్ స్పార్ట్ రన్, మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్, ఫ్లెక్సిబులిటి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించబడునని, ఇందులో అర్హత సాధించిన బాల బాలికలు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరవుతారని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు.మండల స్థాయిలో పాల్గొనే బాలబాలికలు తమవెంట జనన ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రేస్ రిపోర్ట్, ఆధార్ కార్డ్, 5 పాస్ పోర్ట్ సైజ్ పోటోలు, రెండు జతల జిరాక్స్ కాపీలు తప్పక తీసుకొని రావాలని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



పర్వతగిరి (జూన్ 22) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో చౌరస్తానందు రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం శనివారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీని ప్రకటించిన సందర్భంగా రైతుల సమస్యల్లో పాలాభిషేకాన్ని నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం దండుగా కాదు పండుగ అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరూపించారు అన్నారు. టపాకాయలు పేల్చి సంబరాలు తెలిపారు ఆ తదుపరి కార్యకర్తలు స్వీట్లు పంపిణీ పండ్ల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రు పిన్నింటి సునీల్ రావు గొర్రె బిక్షపతి గంగాధర్ రావు సురేందర్ దారంపూర్ణ చందర్ కంటే సుధాకర్ అనిల్ ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు

కేసముద్రం, జూన్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షుడు బచ్చు లక్ష్మీనారాయణ, బోడ రమేష్ తదితరులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే కర్షకుడి ప్రభుత్వం

### రైతు రూణమాఫీపై నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్



కేసముద్రం, జూన్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపిం దని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ ఉపాధ్యక్షు లు అల్లం గణేష్ అన్నారు. శనివారం గణేష్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీ కి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే రైతులకు శుభవార్త ముఖ్యమంత్రి అందించనున్నారని అల్లం గణేష్ తెలిపారు.శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రుణమాఫీ పై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారని, 2023 డిసెంబర్ 9 కి ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం తీర్మానించడం సంతోషకరమైన విషయమని అయన అన్నారు. రైతు రుణ మాఫీ కొరకు సుమారు 40,000 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. వీటితోపాటు గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతు కంట నీరు పెట్టకుండా వారి వ్యవసాయానికి కావలసిన రుణాలను మళ్ళీ బ్యాంకులో నుండి తీసుకొని తమ పంటలను సంతోషంగా రైతులు వేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి మహబూబాబాద్ నియోజకవర్గం, కేసముద్రం మండలం ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అల్లం గణేష్ పేర్కొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



వర్ధన్నపేట.జూన్ 22(మేజర్ న్యూస్ సూర్య); ఇటీవలే జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టి అధికారికంగా పలు ప్రభుత్వ శాఖలలో సమీక్షలు నిర్వహించడానికి మొదటిసారి హనుమకొండ జిల్లాకు వచ్చిన జటోత్ హుస్సేన్ నాయక్ కి స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ,ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ,నాను నాయక్ ,మధన్ తదితరులు పాల్గొన్నారు



## కోట గుళ్ళలో దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి పూజలు



గణపురం జూన్ 22 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం దుగ్గొండి ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వేణుగోపాలచార్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు గణపేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అజ్మీర మల్సూర్‌ను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నర్సింహుల పేట జూన్ 22 సూర్యా మేజర్ న్యూస్. అజ్మీర మల్సూర్ను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్. శనివారం మండలంలోని ఇటీవలే జగ్గు తండాకు చెందిన అజ్మీర మల్సూర్ ఆటో ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయినాడు అతనిని ఈరోజు ఖమ్మం ఖిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్.

## మోడల్ స్కూల్ అడ్మిషన్లకు సంప్రదించగలరు




పర్వతగిరి (జూన్ 22) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు అడ్మిషన్లను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్ పొందగోరు వారు నేటి నుండి నుండి పాఠశాలలోకి సంప్రదించగలరని ప్రిన్సిపల్ పెన్న శ్రీదేవి పత్రిక ముఖంగా తెలిపారు. ఆఫ్లైన్లో అడ్మిషన్ను పొందవచ్చని తెలిపారు



## ఆదర్శనగర్ 17వ డివిజన్‌లో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం




గీసుగొండ జూన్ 22 మేజర్ న్యూస్ (సూర్య)17వ డివిజన్ ఆదర్శనగర్ లో గ్రామ దేవత బొడ్రాయి పదో వార్షికోత్సవాన్ని డివిజన్ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మణ చారి ఆధ్వర్యంలో గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో రావుల యాదగిరి,వడ్డే కొటేశ్వర్,చింతం శంకర్, యుగేందర్ ,కుమారస్వామి,రాజు,సత్యం రమేష్ ,కుమారస్వామి, సాంబయ్య ,వీరమల్లు పాల్గొన్నారు.

## వానాకాలం పంట వివరాలు నమోదు చేసుకోవాలి

### ఏఈఓ రామకృష్ణ



నర్సింహులపేట జూన్ 22 సూర్య మెజర్ న్యూస్. వానాకాలం పంట వివరాలు నమోదు చేసుకోవాలి ఏఈఓ రామకృష్ణ. శనివారం మండలంలోని లోక్యతండా, పాండ్య తండా, అమర్సింగ్ తండా పరిధి లోని ఈ వానాకాలం పంటల వివరాలు నమోదు చెయ్యడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాగుచేసిన పంటలు సర్వేనెంబర్ వారిగా పత్తి మరియు పెసర పంటలను నమోదు చేయడం జరుగుతుంది. ఈ పంటల వివరాల నమోదు ఆధారంగానే పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.కావున రైతు సోదరులు తప్పకుండా పంటల వివరాలు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమం ఏఈవోలు, రైతులు రెడ్యా, లక్ పతి, వీరన్న,సిరి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### రేవంత్ సర్కార్ నిర్ణయంతో అన్నదాతల హర్షాతిరేకాలు

### సీఎం రేవంత్,ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు

### పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

వర్దన్నపేట,జూన్22(మేజర్ న్యూస్ సూర్య); రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ అన్నారు. వర్దన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు వెల్లివిరుస్తున్నాయని అన్నారు.మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.డిసెంబర్ 12,2018 నుంచి డిసెంబర్ 9,2023 లోపు తీసుకున్న రూ.







2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదించడం హర్షినీయమన్నారు.తద్వారా 48 లక్షల మంది రైతులకు,31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ కే దక్కిందన్నారు.ఇది రైతు ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అన్నదాతలకు రుణ విముక్తి కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి వర్గానికి,రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లకు తెలంగాణ రైతుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్,నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత ప్రవీణ్ కుమార్,పులి శ్రీనివాస్, గుజ్జ రవీందర్ రెడ్డి, అక్బర్,దుబ్బాక శివ,చీటూరి రాజు,సారంగపాణి, వెంకటనర్సు, బంగారు సదానందం,తాళ్లపెల్లి శ్రీనివాస్,ఐత సుధాకర్,ఐత యాకాంతం ,జన్ను బిక్షపతి,పాకసుజాత,దేవేంద్ర,జగన్,మసూద్, గంగన్న,తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల పరిశీలన

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ములుగు డిఎంహెచ్ఓ, మండల స్పెషల్ ఆఫీసర్ అప్పయ్య

తాడ్వాయి జూన్ 22 మేజర్ న్యూస్ సూర్య: వరద ముప్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రస్తుతం ప్రారంభమైన వర్షాలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ములుగు డిఎంహెచ్వో మండల సోషల్ ఆఫీసర్ అప్పయ్య అన్నారు. తాహ సిల్దార్ రవీందర్ ఎంపీవో తో కలిసి అటవీ ప్రాంత గ్రామాలైన బంధాల,బొల్లపల్లి, పోచపూర్ గ్రామాలలో లెవెల్ బ్రిడ్జెస్ హై లెవెల్ బ్రిడ్జిస్ స్థితిగతులను





పరిశీలించారు.రాబోవు మూడు నెలల కాలంలో రవాణా సౌకర్యం కష్టం అయ్యే అవకాశం ఉన్నందున గ్రామాలకు అవసరమగు నిత్యవసర సరుకుల గురించి తెలుసుకున్నారు.పోచాపూర్ బ్రిడ్జి రెండు వైపులా నాలుగు సైడ్స్ తెగిపోయి ఉన్నందున సమాచారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యాధికారితో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రవీందర్,ఎంపీ ఓ శ్రీధర్ రావు,డాక్టర్ పవన్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రమేష్,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల అధిక ఫీజుల మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి

### భారతీయ జనతా పార్టీ జిల్లా నేత కుందూరు మహేందర్ రెడ్డి

వర్దన్నపేట. జూన్ 22(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజులు మోపుతూ మధ్యతరగతి ప్రజలకు విద్యను దూరం చేస్తూ ఉన్నాయని బిజెపి జిల్లా నేత రెడ్డి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై విలేఖర్ల సమావేశంలో విమర్శలు గుప్పించారు. కేజీ టు పీజీ ఉచిత విద్యా అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయకుండా విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు తరలి వెళ్లే విధంగా ప్రయత్నాలు చేయకుండా ప్రచారానికి ప్రగాల్భాలకు మాత్రమే పోతూ ప్రైవేటు విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధిక ఫీజులు మరియు బస్ చార్జీలు యూనిఫాం చార్జీలు పుస్తకాల కోసం అధిక రేట్లు వసూలు చేస్తూ అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు పనులు చేసుకుంటూ పోతున్న అధికారులను ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునే విధంగా ప్రోత్సహించకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యులతో కుమ్ముక్కై వారి వద్ద కమిషన్లు తీసుకుంటూ పాఠశాల యాజమాన్యాల బాగోగుల కోసం చర్యలు తీసుకుంటున్నారు తప్ప మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సాకరమైన పథకాలు



అందించకుండా తూతూ మంత్రంగా పుస్తకాలు యూనిఫాంలో అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నా ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని ప్రైవేటు పాఠశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులపై మరి ‘ు వారి అక్రమంగా వసూలు చేస్తున్న ఇతర ఫీజులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆదర్శ శాతం పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని బిజెపి జిల్లా నేత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్ష పెద్దలు పాఠశాల నడుపుకుంటూ అధిక ఫీజులు వస్తువులు చేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

## ప్రపంచ వారసత్వ సంపద

# రామప్ప దేవాలయం




### అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### ప్రసాద్ స్కీం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### 10 ఎకరాలలో ఇంటర్ప్రిటేషన్ సెంటర్

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 22 (మేజర్ న్యూస్): ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో దివాకర టి.ఎస్. పురావస్తు శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రసాద్ స్కీం లో బాగంగా జరుగుతున్నా అభివృద్ధి పనుల వివరాల గూర్చి పురావస్తు శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసాద్ స్కీంలో బాగంగా 10 ఎకర స్థల విస్తీర్ణంలో 61.99 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్నా ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని , రామప్ప కు వచ్చే పర్యాటకులు స్టాల్స్, ఫుడ్ కోర్ట్స్, పార్క్, ఆడిటోరియం, టాయిలెట్స్, బ్యాటరీ వెహికిల్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన అనంతరం యునెస్కో నియమ నిబంధనల ప్రకారం రామప్ప దేవాలయం పరిసరాలలో ఉన్న శివాలయం, గొల్లగుడి దేవాలయాలు, రామప్ప దేవాలయం ఒకే ప్రాంగణంలో ఉండాలని వాటికి సంబంధించిన స్థల సర్వేలు నిర్వహించాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ ను కోరారు. శివాలయం , గొల్లగూడి పరిసర ప్రాంతాలను త్వరలోనే కలెక్టర్ పర్యిలించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రోహిణి పాండే అంబేద్కర్, జిల్లా పురావస్తు శాఖ అధికారి యం.మల్లేష్, పురావస్తు శాఖ సర్వేయర్ ప్రశాంత్ , ఏఈ విజయ్, క్షేత్ర ఫౌండేషన్ సూర్యనారాయణ మూర్తి, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ప్రీస్కూల్ విద్యపై శిక్షణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జూన్ 22 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు విద్యాసంస్థలో జనగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు జాతీయ నూతన విద్యా విధానం -2020 లో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశంలోని కరికులంలో మార్పులు చేసిన ప్రియదర్శిని కరదీపికను ముఖ్యఅతిదిగా హాజరైన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు బ్యాచ్ కు 35 మంది చొప్పున 19 బ్యాచులతో పాటు జిల్లాలోని జనగామ కొడకండ్ల స్టేషన్ ఘన్పూర్ ల అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న తర్వాత ప్రతి అంగన్వాడీ టీచర్ పిల్లలకు క్వాలిటీ పూర్వ ప్రాథమిక విద్యను అందివ్వాలని, అలాగే ప్రతి పిల్లవాడికి అంకెలు,ఆంగ్ల అక్షరములు గణిత భావనలు నేర్పించాలన్నారు. అలాగే ప్రతి పిల్లవానికి ఆరోగ్యము,ఆహారము మరియు పూర్వ ప్రాదమిక విద్యను అందించాలి. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను సమయమునకు హాజరు అయ్యేవిధంగా చూడాలి. అంగన్వాడి సెంటర్ ను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నడపాలి. అంగన్వాడి సెంటర్లలో పిల్లలను ఏ:బీ:సీ గ్రేడులుగా విభజించి ప్రతి ఒక్కరూ ఏ గ్రేడ్ లోకి వచ్చే విధంగా పూర్వ ప్రాదమిక విద్యను అందించాలి, మంచి ప్రవర్తనలను పిల్లలకు నేర్పించాలన్నారు.ప్రతి బుధవారము అతి తీవ్ర లోప పోషణ, తీవ్రలోప పోషణ గల పిల్లలను బరువులు తీయాలి వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలి. మరియు అతి తీవ్ర లోప పోషణ, లోప పోషణపిల్లలు ఉన్న ఇంటిని గృహ సందర్శనను చేయాలి



ప్రస్తుతం మన జనగామ జిల్లాలో అతి తీవ్ర లోప పోషణ పిల్లలు 194, తీవ్ర లోప పోషణ పిల్లలు 1015 మంది ఉన్నారు. అతి తీవ్ర లోప పోషణ తీవ్ర లోప పోషణ గల పిల్లలను నాలుగు నెలలలో మామూలు స్థితికి తీసుకురావాలి అదే విధంగా ఒక్కపలుచగా ఉన్న పిల్లలను, తక్కువ బరువున్న పిల్లలను మామూలు స్థితికి తీసుక రావలెను, సర్వేలో ఉన్న పిల్లలు అందరూ అంగన్వాడికి కేంద్రంలో హాజరయ్యే విధంగా చూడాలి. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరియైన సమాన అవకాశాలు కల్పించాలి అంగన్వాడి సెంటర్ లోని ప్రతి గర్భిణీ, బాలింతలను మరియు పిల్లలను రక్తహీనత లేకుండా చూడాలి మిల్లెట్స్ తో ఉన్న ఆహారం తీసుకొనేల ప్రోత్సహించాలి. ఈ కార్యక్రమానికి డిఇఓ రాము, జిల్లా సంక్షేమ అధికారి ని జయంతి, జనగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ రమాదేవి, జిల్లా సమన్వయ కర్తలు రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్స్, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్



మల్హర్ జూన్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాదాంపల్లి, దుబ్బపేట గ్రామాలలో గుడుంబా స్థావరాలపై కొయ్యూరు ఎస్ ఐ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మెరుపు దాడులు నిర్వహించారు 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.

## రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించడం హర్షనీయం

### కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట జూన్ 22 (సూర్య మేజర్ న్యూస్): రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం రైతాంగానికి ఎంతో మేలు చేసినట్లు అయిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకుందని గుర్తు చేశారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు.

## నేడు పరకాలలో లియాఫీ సమావేశం

పరకాల, జూన్ 22, మేజర్ న్యూస్ : నేడు పరకాల పట్టణంలో ని ఆర్ ఆర్ గార్డెన్లో పరకాల బ్రాంచ్ లియాఫి యూనియ న్ జనరల్ బాడీ సమావేశంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు వలిగె. లింగారావు, వేములపల్లి కుమారస్వామి లు తెలిపారు. సమావేశానికి జోనల్ స్థాయి డివిజన్ స్థాయి నాయ కులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఏజెంట్ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజమవంతం చేయాలని వలిగే లింగారావు, వేములపల్లి కుమారస్వామిలు తెలిపారు.

# అన్నదాత కళ్లల్లో ఆనందం

**- ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి**



మరిపెడ,జూన్ 22,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి అని, రైతుల కోసం నాడు ఉచిత విద్యుత్ ప్రవేశ పెట్టినా,రైతుల కోసం సాగు నీటిలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని,నేడు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ఏకకాలంలో రుణమాఫీతో మరో మారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని నిరూపించుకుందని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. ఏకకాలంలో ఇచ్చిన గడువులో రుణమాఫీ నిర్ణయాన్ని అమలు పరిచేలా కాబినేట్ తీర్మాణం చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహం ఎదుట సీఎం చిత్ర పటానికి పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డితో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు రుణాల తాలూకా వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నలిగిపోయారన్నారు. చిన్నమొత్తంలో తీసుకున్న రుణం కూడా బీఆర్ఎస్ అసమర్థ పాలన కారణంగా ఐదేళ్ల పాటు పెరిగి లక్షకు పైగా చేరుకుందని ఆరోపించారు. గడచిన ఐదేళ్లుగా రైతులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దూరం చేయటానికి ఎన్నికల్లో వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ రుణ మాఫీ ప్రకటించారన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రూ.2లక్షల చొప్పున 31వేల కోట్ల రుణమాఫీకి విధివిధా నాలు రూపొందించి, వచ్చే ఆగస్టు 15లోపు పూర్తి చేస్తుందన్నారు. ఐదేళ్లుగా రైతులకు ఊరటనిచ్చే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రానున్న కాలంలోనూ రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అఫ్సర్, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికంటి రాజు, నాయకులు కందిబండ ప్రసాద్, సూరబోయిన ఉప్పలయ్య, గడ్డం వెంకట్ రెడ్డి, గండి వీరభద్రం, గుండగాని వెంకన్న, అక్కినపల్లి వెంకటసాయి, బొడ్డు వెంకన్న, మద్దోజు మురళీకృష్ణ, తొట్టి గౌతం, పాపా నాయక్,తదిరులు పాల్గొన్నారు.



# కురిసిన కొద్ది వానకే అంగడిలో వ్యాపారస్తులు ప్రజల తీవ్ర ఇబ్బందులు

నర్సింహుల పేట జూన్ 22 సూర్యా మేజర్ న్యూస్. శని వారం కురిసిన కొద్ది వానకే వ్యాపారస్తులు ప్రజల తీవ్ర ఇబ్బందులు అధికారులు. వెంటనే స్పందించాలి. శనివారం సాయం త్రం కురిసిన కొద్ది వానకే మండల కేంద్రంలో అం గడిలోవర్షపు నీరు నిలిచితీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చుట్టుపక్క వివిధ గ్రామాల నుండి వ్యాపారస్తులు కూరగా యలు వివిధ రకాల పండ్లు చిల్లర సామాన్లు అమ్ముకోవడం కొరకు మరియు ప్రజలు కొనడం కొరకు వస్తూ ఉంటారు. ఇలాంటి కొద్ది వానకే జలమయంగా మారిన అంగడి ప్రదేశం, స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు అంబేద్కర్ సాక్షిగా శనివారం కురిసిన వర్షానికి నీరు నిలిచి అసౌకర్యానికి గురి అవుతున్న ప్రజలు జూలై,ఆగస్టులో అధిక వర్షపాతం నమోదైతే వ్యాపారస్తులకు, ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని కనుక అధికారులు స్పందించి వెంటనే నీరు నిలవకుండా మరమ్మతు చేపట్టాలని ప్రజలు మరియు ప్రయాణికులు, వ్యాపారస్తులు కోరుతున్నారు.



# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**రెండు లక్షల రుణమాఫీ పై సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకాలు**

**గీసుగొండలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**



గీసుగొండ జూన్ 22 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామిలో భాగంగా కేబినెట్ లో సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షలు రుణమాఫీ ప్రకటన చేయడంతో గీసుగొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కక్కోటిగా నెరవరుస్తున్నడని అన్నారు,తెలంగాణ రాష్ట్ర



రైతుల కోసం సుమారు 31 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి ,ఎంపీపీ భీమగాని సౌజన్య,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్,గీసుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచ్ లు దౌడు బాబు,కోల కుమారస్వామి, రుద్రప్రసాద్,మండల నాయకులు చాడ సుదర్శన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ జావీద్,గ్రామ నాయకులు కందికొండ మల్లేశం,తాటికొండ నరేందర్ ,బోడకుంట్ల రాజు,పసుల మల్లయ్య , దౌనికల రాములు,దౌడు సునీల్,మేకల మోహన్,దౌడు రాజు, వటుకుల ప్రశాంత్ రెడ్డి,మేకల జీవన్, జెమిని రాజు,ఎండీ సాదు,వీరగోని కిరణ్,దౌడు రవి, దౌడు ఉప్పలయ్య,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంలో ఇండ్ల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

కేసముద్రం, జూన్ 22, మేజర్ న్యూస్ (సూర్య): గత ప్రభుత్వం తమకు ఇంటి స్థలాలు కేటాయించి, పట్టాలు మంజూరు చేసిన స్థలంలో తాము ఇంటి నిర్మాణం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పలువురు లబ్ధిదారు లు లకావత్ నరేష్, భూక్య రమేష్,బోడ విజేందర్, జాటోత్ యాకు, వాంకుడోత్ సోమ్లా,లకావత్ శ్రీకాంత్, వాంకుడోత్ వెంకన్న జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు.శనివారం లబ్ధిదారులు జిల్లా కలెక్టరేట్ లో అందజేసిన వినతి పత్రంలోని వివరాల ప్రకారం.. గత ప్రభుత్వము ఇండ్లు లేని నిరుపేదలకు 45 మందికి ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున కేసముద్రం విలేజ్ శివారులో ఇంటి స్థలాలు పంపిణీ చేసి పట్టాలు సైతం అందజేశా రు. ఇట్టి ఇంటి స్థలమునే 2008 సంవత్సరంలో కొందరికి పంపిణీ చేయగా అందులో దాదాపుగా ఎనిమిది సంవత్సరాల వరకు ఎటువంటి నిర్మాణాలు చేయకుండా అమ్మకము,కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఇట్టి విషయంపై లోకాయుక్తకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఆ తదుపరి 2016 సంవత్సరంలో అట్టి ఇంటి స్థలంను రద్దు చేశారని,2023 సంవత్సరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఇంటి స్థలము లేని వివిధ కులాల కు చెందిన నిరుపేదలకు 45 మందికి ఇంటి స్థలములు పంపిణీ చేసినట్లు తెలిపారు.

తాము ఇండ్ల పట్టాలు పొందిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తుంటే ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి తో కొంతమంది వ్యక్తులు ఇట్టి భూమి ని మేము కొనుగోలు చేసాము,ఆ ఇంటి స్థలము మాది అని మమ్మల్ని ఇంటి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. అందులో ఒక లబ్దిదారులైన ఇంటి నివాస స్థలము,ఇల్లు లేని రంగోజు ఉపేంద్ర వారి అత్తమ్మ చనిపోతే అద్దె ఇంటివారు వారి ఇంటి వద్ద మృతదేహాన్ని పెట్టనివ్వక పోతే స్మశాన వాటికలోనే పెట్టి అంత్యక్రియలు



నిర్వహించినట్లు తెలిపారు. తమకు ఇండ్ల స్థలాల నివాస పట్టా పంపిణీ చేసి దాదాపుగా ఎనిమిది నెలలు కావస్తున్నదని, మేము మాకు కెటాయించిన ఇంటి స్థలమును చదును చేసుకుని కొందరు మా దాంట్లో మొరము,ముగ్గు పోయించుకుని నిర్మాణం చేస్తుంటే రాజకీయ నాయకుల ఒత్తిడి తో అట్టి నిర్మాణమును ఆపించి వేయడం జరిగిందని, తరువాత ఎలక్షన్ కోడ్ రావడంతో మా ఇంటి నిర్మాణ పనులు నిలిపివేయడం జరిగిందని, ఆ తరువాత తిరిగి తెలంగాణ రాష్ట్ర యుక్త లోకాయుక్తను ఆశ్రయించినట్లు లబ్ధిదారులు జిల్లా కలెక్టరేట్ లో ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం మండల తహసీల్దార్ మా ఇంటి స్థలంలో పొజిషన్ అలాట్మంట్ చేసి ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో ఇంటి నిర్మాణాలను చేస్తుంటే ఓరువలేక కొంతమంది రాజకీయ నాయకులు ఎత్తుగడలు వేసి మా ఇంటి నిర్మాణాన్ని తిరిగి నిలిపి వేయించినట్లు వాపోయారు. మాపై దయచూపి ప్రభుత్వం మాకు కటాయించిన ఇంటి స్థలములో మేము ఇంటి నిర్మాణం చేసుకునేలా అనుమతి మంజూరు చేసి, నిర్మాణ సమయంలో రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించా లని లబ్ధిదారులు లకావత్ నరేష్, భూక్య రమేష్,బోడ విజేందర్,జాటోత్ యాకు, వాంకుడోత్ సోమ్లా, లకావత్ శ్రీకాంత్, వాంకుడోత్ వెంకన్న జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# ఆర్అండ్‌బి అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం?

## వాహనదారుల ప్రాణాలంటే పట్టింపు లేదా

## ప్రమాద హెచ్చరిక బోర్డుల జాడ ఎక్కడ ..!


## నిర్లక్ష్యపు నీడలో ఆర్అండ్‌బి అధికారులు

## నత్త నడకన కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణ పనులు

పరకాల రూరల్ జూన్ 22 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారిగా మారిన అంబాల రోడ్డు. కంఠా



త్మకూరు గ్రామ శివారులో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన



కొనసాగుతున్నాయి. నిర్మాణ పనులు చేపట్టి నెలలు గడుస్తున్న వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పక్కనుండి పైపులు వేసి రహదారి ఏర్పాటు చేయడంతో వాహనాలు ఆ వైపు నుండి వెళ్తుండగా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక పోయేసరికి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారుల నిర్లక్ష్యమే.దీనికి నిదర్శనం అని వాహనదారులు వాపోతున్నారు . కాంట్రాక్టర్ అలసత్వమా .అధికారుల నిర్లక్ష్యమా . పనులు ప్రారంభం అయ్యి నెలలు గడిచిన ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడానికి గల ఆంతర్యం ఏమిటో తెలియరావడం లేదు అంటూ వాహనదారులు కాంట్రాక్టర్ పై ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి



నెలలు గడుస్తున్న జిల్లా అధికారులు అందరూ ఈ రహదారిపై వచ్చి వెళ్తున్న ప్రమాద హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు.అని అడిగే అధికారులే కరువయ్యారు. కాంట్రాక్టర్ కు కొమ్ము కాస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పనులు ప్రారంభం అయ్యే ముందే ఏర్పాటు చేయవలసిన ప్రమాద హెచ్చరిక బోర్డులు ప్రమాదాలు జరుగుతున్న ఏర్పాటు చేయకపోగా కనీసం పరిశీలన కూడా కరువైందని ఇలాంటి ఆర్ అండ్ బి అధికారులు ఉన్నంతకాలం వాహనదారుల ప్రాణాలు గాలిలో కలుస్తాయని పలువురు వాహనదారులు మండిపడుతున్నారు. ఇలాంటి ఆర్ అండ్ బి అధికారులపై జిల్లా అధికార యంత్రాంగం కాంట్రాక్టర్ పై తక్షణమే స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.ప్రమాద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటుకై మండల ఆర్ అండ్ బి అధికారిని వివరణ కోరగా.. నిర్లక్ష్యం సమాధానం చెబుతూ కాంట్రాక్టర్ కు చెప్పాము పెట్టిస్తానన్నాడు. అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పడం జరిగింది.

---

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ

**గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**

**ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్**



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 22 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్ష పాత పార్టీ అని ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీకి ఆమోదం తెలపడం చరిత్రలో లిఖించదగిన రోజుని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో రైతు పంట రుణమాఫీ 2 లక్షల రూపాయలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసి రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ఆదేశాలను జారీ చేసినందున ములుగు జిల్లా రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని, గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టులు కట్టినం, కరకట్టలు నిర్మించినం, వర్షపు నీటిని నిల్వ చేసేలా ఎన్నో కుంటలు తవ్వించినం, బోర్లు వేయించినం, పంట రుణాలు అందించినం, సాగు చేసుకునే వారికి పట్టాలు అందించినం, పోడు భూములకు పట్టాలు ఇచ్చినం, ఏకకాలంలో లక్ష రూపాయల వరకు రైతులకు పంట రుణమాఫీ చేసినం అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పని చేస్తుందని, ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు డిక్లరేషన్ ద్వారా రైతు రుణమాఫీకి చేస్తానని చెప్పిన హామీ కూడా నెరవేరుస్తూ కేబినెట్ ఆమోద ముద్రతో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి, సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుండి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయించి రైతుల యొక్క కష్టానికి తగిన ప్రతిఫలం అందించిందని, ఆరుగాలం కష్టపడి పని చేసి పంట పండించి దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కష్టాన్ని గుర్తించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

---



# గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 22 (మేజర్ న్యూస్): గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురు గిరిజన విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ ములుగు మండలంలోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జకారంలో తరగతులు ప్రారంభం ఔతున్నాయని తెలిపారు. 337 ఎకరాల స్థలాన్ని ఎవరు అక్రమించకుండా చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని స్థలాన్ని ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి, తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ ఐ విజేందర్, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు
# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి





మహబూబాబాద్ ప్రతినిధి, జూన్22,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శనివారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నికల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యాంటీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్థికాభివ్రుద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు.జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహ రించరాదని, డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కొ అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ అధికారులు సామాజిక భాధ్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసరమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యాంపు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

రఘునాథపల్లి, జూన్, 22, మేజర్ న్యూస్: విద్యార్థులు చదువు పట్ల ఇష్టత పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు.శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ లోని కస్తూ





రిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని వసతులతో కూడిన విద్యను అందించేందుకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని, కేజీబీ విద్యాలయాలలో అత్యుత్తమమైన ప్రమాణాలతో



కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్య పట్ల ఇష్టత పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని 100 శాతం ఫలితాలతో పాటు 10/10 జి.పి.ఏ. సాధించాలన్నారు.అనంతరం మండల అధికారుల తో కలిసి పాఠశాల గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులు నిద్రించే గదికి దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ డి.ఇ. ను ఆదేశించారు. కలెక్టర్ వెంట నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీరాజ్ శాఖ డీ.ఈ. శ్రీనివాస్ కేజీబీవీ ఇన్చార్జి అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.